# సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్

తెలంగాణ రాష్ట్ర కమిటి

# CENTRE OF INDIAN TRADE UNIONS

Telangana State Committee

అధ్యక్షులు : చుక్క రాములు  ప్రధాన కార్యదర్శి : ఎం. సాయిబాబు


ప్రచార/ప్రచురణార్థం  తేది : 21-01-2021

## కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించేందుకై నేడు మరిన్ని కార్మిక-కర్షక పోరుయాత్రలు ప్రారంభం

## కార్మిక, కర్షక పోరుయాత్రలకు ప్రజల నుండి అనూహ్య స్పందన

కేంద్ర ప్రభుత్వం తీసుకొవచ్చిన 3 వ్యవసాయ చట్టాలు, 4 లేబర్ కోడ్‌లు, విద్యుత్ సవరణ 2020 బిల్లును బేషరతుగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నేడు కూడా మరికొన్ని "కార్మిక-కర్షక పోరుయాత్ర"లు ప్రారంభమైయ్యాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా యాత్రను దేవరకొండలో ఎంఎల్‌సి అలుగుబెల్లి నర్సిరెడ్డి గారు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా యాత్రను చొప్పదండిలో మాజీ శాసనసభ్యులు నంద్యాల నరసింహారెడ్డి గారు, ఉమ్మడి మెదక్ జిల్లా యాత్రను సిద్ధిపేటలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు గారు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా యాత్రను పెద్ద అంబర్‌పేటలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య గారు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా యాత్రను బోర్గంపి గ్రామంలో సిఐటియు సీనియర్ ఉపాధ్యక్షులు పి. రాజారావు గార్లు ప్రారంభించారు. నల్గొండ యాత్రకు భూపాల్ (సిఐటియు రాష్ట్ర కార్యదర్శి), కరీంనగర్ యాత్రకు ముత్యంరావు (సిఐటియు రాష్ట్ర కార్యదర్శి), మెదక్ యాత్రకు పి. జయలక్ష్మి (సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు), రంగారెడ్డి యాత్రకు జె. మల్లిఖార్జున్ (సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు), నిజామాబాద్ యాత్రకు ఎస్. రమ (సిఐటియు రాష్ట్ర కార్యదర్శి) నాయకత్వం వహిస్తున్నారు. వీరితో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు పి. సుధాకర్, కూరపాటి రమేష్‌కు కూడా ఉన్నారు.

ఈ యాత్రల సందర్భంగా జరిగిన సభలలో వక్తలు మాట్లాడుతూ **నాల్గు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, మూడు రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని, ఎలక్ట్రిసిటీ సవరణ 2020 బిల్లును ఉపసంహరించుకోవాలి, విద్యా, వైద్యం, ప్రభుత్వరంగ సంస్థలు తదితర రంగాల్లో ప్రైవేటీకరణను ఆపాలని, కరోనా వ్యాక్సిన్ అందరికీ ఉచితంగా వేయాలని, రైతు చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ఆదాయపు పన్ను పరిధిలోకి రాని వారందరికీ రూ.7,500/-లు నగదు బదిలీ చేయాలని, పేదలందరికీ ఒక్కొక్కరికి నెలకు 10 కేజీల బియ్యం ఉచితంగా ఇవ్వాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలని, ప్రతిరోజు వేతనం రూ.700/-లకు తక్కువ కాకుండా చెల్లించాలని, ఉద్యోగ కల్పన గ్యారంటీ చేయాలని, పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలుచేయాలని, కొత్త పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని, అందరికీ సామాజిక భద్రత కల్పించాలని, అందరికీ ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.**

**కార్మిక, కర్షక పోరుయాత్రలకు ప్రజల నుండి అనూహ్య స్పందన :** నిన్న ప్రారంభమైన కార్మిక-కర్షక పోరుయాత్రలకు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు, పారిశ్రామిక కార్మికుల నుండి అనూహ్య స్పందన వస్తున్నది. రాత్రి పొద్దుబోయే వరకు కూడా జాతాల కోసం కార్మికవర్గం వేచి చూస్తూ ఉన్నారు. జాతాల్లో పెట్టిన డిమాండ్ల పట్ల ఆసక్తిని కనబరుస్తున్నారు. ఈ డిమాండ్లపై జరిగే పోరాటంలో మేము సైతం అంటూ మద్దతు తెలియజేస్తున్నారు. యూనియన్లకు, రాజకీయ పార్టీలకు నిమిత్తం లేకుండా వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు యాత్రల్లో పాల్గొంటున్నారు. ఈ ఉద్యమానికి సంఘీభావ నిధి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, బి. మధు, ఉపాధ్యక్షులు ఆర్. కోటంరాజు జోళె పట్టి ప్రజలకు విజ్ఞప్తి చేయగా ప్రజలు అండగా నిలుస్తామని స్పందిస్తూ సంఘీభావ నిధి అందిస్తున్నారు.

(చుక్క రాములు)
రాష్ట్ర అధ్యక్షులు

(పాలడుగు భాస్కర్)
రాష్ట్ర కార్యదర్శి